

# బుల్లెట్‌తో డబ.. డబ..
# గుండెల్లో దడ.. దడ..

- మోటార్ సైకిల్ పై యువకుల హల్ చల్
- బుల్లెట్ దడదడలతో గుండెలు లబ్ లబ్
- భయాందోళన కలిగించే సైలెన్సర్ తో బుల్లెట్ల హడావుడి
- పారిశ్రామిక వాడలో పెరుగుతున్న శబ్ద కాలుష్యం
- పోలీసులు చర్యలు తీసుకునేనా
- చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది : ప్రజలు

**(సిరి న్యూస్, గుమ్మడిదల) :** దడ్ దడ్ మంటూ బుల్లెట్ శబ్దాలు గుండె వేగాన్ని పెంచుతున్నాయి. మోటార్ సైకిల్ ల శబ్దాలు దడ పుట్టిస్తున్నాయి. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ధని కాలుష్యంతో అనేక రకాల అనారోగ్య సమస్యలు సైతం ఉత్పన్నమవుతున్నాయి. బుల్లెట్లపై భారీ శబ్దాలు చేస్తూ యువకులు నిబంధనలకు విరుద్ధంగా పారిశ్రామిక వాడలో హల్చల్ చేస్తూ గుండెలు అదిరే శబ్దాలు వచ్చి ఏర్పాటు చేసుకొని చెక్కర్లు కొడుతున్నారు. కుర్రకారుల వికృత శ్రేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఈ విషయమై పోలీస్ శాఖ అధికారులు కాస్త కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మోటార్ సైకిల్ ధ్వని కాలుష్యం రోజు రోజుకి పెరుగుతుంది. యువకులు తమ బైక్ సైలెన్సులను మార్చుకొని హల్చల్ చేస్తున్నారు. రోడ్డుపై ఫట్ మంటూ చెవులు పగిలి శబ్దాలతో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇష్టానుసారంగా చక్కర్లు కొడుతున్నారు. నిబంధనల ప్రకారం 20 డిసిబుల్ శబ్దం వచ్చేలా సైలెన్స్లను మాత్రమే వాడాల్సి ఉండగా దానికి మించి శబ్దం వచ్చేలా వాహనాలకు ఉపయోగిస్తున్నారు.

### బైక్ మెకానికులు సైలెన్సర్లను మార్చుతున్నారు

దీనికి ముఖ్య కారణం ధని కాలుష్యం పెరగడానికి మోటర్ మెకానిక్ లు వాహనాల సైలెన్సర్ మార్చడం మూలాన ఈ ధ్వని కాలుష్యం పెరుగుతుందని పలువురు వాపోతున్నారు. షోరూమ్ లో మామూలుగా ఉన్న బుల్లెట్లు బయటకు రాగానే మార్పులు చేస్తున్నారు. కంపెనీ తయారీ సమయంలో ఇచ్చిన సైలెన్సర్లను మోటర్ బైక్ మెకానికులు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం సైలెన్సర్లను మార్చకూడదని నిబంధనను ఎవరు పాటించడం లేదు. పారిశ్రామిక వాడ ప్రాంతంలో పుట్టగొడుగుల బైక్ మెకానిక్ షాపులు పుట్టుకొస్తున్నాయి. అంతంత మాత్రంగానే మెకానిక్ పనులు నేర్చుకొని షాపులను పెడుతూ చట్టానికి విరుద్ధంగా పనులను చేపడుతున్నారు.





### పెరుగుతున్న ధ్వని కాలుష్యం

ధ్వని కాలుష్యం వలన వినికిడి శక్తి తగ్గే ప్రమాదం ఉంది. సాధారణ వ్యక్తులు సైతం వారంలో 60 గంటల పాటు 90 డేసిబుల్ ధోని వింటే వినికిడి కోల్పోతారు. ఇది రక్తపోటు కారణం కూడా కారణమవుతుంది. శబ్ద కాలుష్యం వలన మతిమరుపు కూడా వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ప్రస్తుతం బుల్లెట్ తో కుర్రకారులు చేస్తున్న విపరీత శబ్దాలు అందరి ఆరోగ్యాలకు ప్రమాదంగా మారుతుంది.

### పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకుని నా!

రోడ్డుపైన యువకులు భారీ సౌండ్ తో పోవడం మూలాన ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్ల వల్ల ఇబ్బందికరంగా మారుతుందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో పోలీస్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

